కేంద్రం ప్రకటించిన నష్టపరిహారం వెంటనే ఇవ్వాలి

విశాలాంధ్ర - అచ్యుతాపురం: సెజ్‌లో ఎసెన్షియ ఫార్మా పరిశ్రమ ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం రెండు లక్షలు రూపాయలు వెంటనే ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము డిమాండ్ చేశారు. బుధవారం మండలంలో సెజ్ కాలనీకి చెందిన యల్లబెల్లి చిన్నారావు దిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎస్సెన్షియ పరిశ్రమలో ఘోర ప్రమాదం జరిగి మృతి చెందిన కుటుంబాలకు సిఐటియు సంతాపం తెలియజేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షలు కార్మిక కుటుంబాలకు నేటికీ అందలేదని, నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని, ప్రమాదానికి కారణమైన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అప్పలనాయుడు, గోపాల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించడం మన బాధ్యత

విశాలాంధ్ర - యలమంచిలి: మున్సిపాలిటీలోని కొక్కిరాపల్లి డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఆవరణలో వివిధ రకములైన పండ్ల మొక్కలను కమిటీ సభ్యులు ఎస్ఎంసి, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు కలసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎం. మాణిక్యం మాట్లాడుతూ మొక్కలు పెంచడం వలన కలిగే ప్రయోజనాలు గురించి, వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి మొక్కల పెంపకం ఎంతో దోహదపడు తుందని తెలిపారు. మొక్కను నాటడంతో మనపని పూర్తి కాదని అది పూర్తిగా అభివృద్ధి చెందే విధంగా నాటిన మొక్కలను సంరక్షణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చెర్మన్ పి.కృష్ణ, వైస్ చైర్మన్ కె.దేవి, సభ్యులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఐని కలిసిన బీజేపీ నాయకులు

విశాలాంధ్ర - మాకవరపాలెం: నూతనంగా మాకవరపాలెం పోలీస్ స్టేషన్‌కి బదిలీపై వచ్చిన ఎస్సై దామోదర్ నాయుడుని బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మండల అధ్యక్షులు మట్రి నాయుడు, కిషన్ మోర్చా మండల అధ్యక్షులు, నర్సీపట్నం నియోజకవర్గం రామరాజ్యం, పాలకుల అధ్యక్షుడు అయిన చిటికెల రమణబాబు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎర్రకొండయ్య, ఓబీసీ అధ్యక్షులు అంజినే, ఉపాధ్యక్షులు బత్తుల రమేష్, బిజెపి నాయకులు పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.

శ్రీ ప్రకాష్‌లో గురు పూజోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: స్థానిక శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల నందు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులకు అనేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులకు కృత్రిమ మేధస్సు తరగతి గది లోకి వాడుకలో వచ్చినప్పుడు ఉపాధ్యాయుల

పాత్ర అనే అంశం పై చర్చా వేదిక, ఆటల పోటీలు, నృత్య, నాటక, బృందగాన పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిరంతర విద్యార్థిగా ఉన్నప్పుడు, టెక్నాలజీలో మార్పులకు అనుగుణంగా తమను తాము అప్ డేట్ చేసుకున్నప్పుడు విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవకాశాలు ఎక్కువ ఉంటాయని, విద్యార్థులు అన్ని రంగాల నందు అగ్రగాములుగా ఉండేలా శిక్షణ ఇవ్వాలంటే ఉపాధ్యాయులు కూడా అన్ని రంగాల నందు పట్టు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల వివిధ శాఖల ప్రిన్సిపల్స్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవిపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో బుచ్చయ్య పేట మండలం పొట్టిదొరపాలెంలో "మీకు తెలుసా" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ స్కీమ్ సిఎల్‌డబ్ల్యూ ఉద్దివ మాట్లాడుతూ హెచ్.ఐ.వి. లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల్లో అవగాహన పెంపొందిం చేందుకు 2 నెలల పాటు నాకో నేత్రత్వంలో మీకు తెలుసా జిల్లా స్థాయి ఇంటెన్సిఫైడ్ ఐఇసి క్యాంపెయిన్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా స్థాయి కార్యక్రమంలో భాగంగా జనాభాలో హెచ్ఐవి, సుఖవ్యాధులపై అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎంఎల్‌హెచ్‌పీ రూప, సిఎల్‌డబ్ల్యు సూర్య కళ, హెల్త్ స్టాఫ్, గ్రామస్తులు యూత్ పాల్గొన్నారు.

సమస్యల గుర్తింపునకు గ్రామసభలు

విశాలాంధ్ర - రావికమతం: గిరిజన ప్రాంతాలలో సామజిక, వ్యక్తిగత సమస్యలు తెలియజేయాలని అనకాపల్లి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి నాగ శిరీష కోరారు. బుధవారం మండలంలో చీమలపాడు ఆదివాసి గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్ మన్ కార్యక్రమంలో భాగంగా ఆదివాసి గ్రామాలలో విద్య, వైద్యం, రహదారి, పాఠ శాలలు, విద్యుత్, రవాణా తదితర సామాజిక సమస్యలతో పాటు వ్యక్తిగత సమస్యలైన ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు, పట్టాదారు పాసుపుస్తకాలు తదితర సమస్యలపై దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఇప్పటికే ఈ గ్రామాల సామాజిక సమస్యలపై సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు నివేదిక ప్రభుత్వానికి ఇచ్చారన్నారు. ఈ నివేదికలో పొందుపరచని సమస్యలపైన గ్రామ సభలు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. అలాగే గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు పూర్తిస్థాయిలో టీకాలు వేయించడం ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. ప్రతి ఇంటికి ఉచిత గ్యాస్ కనెక్షన్ మంజూరు తదితర పథకాలపై కూడా సంబంధిత శాఖ అధికారులు బాధ్యత తీసుకుంటారని వివరించారు. ఈ సందర్భంగా ఆర్ఓ ఎఫ్ఆర్ భూములకు పట్టాలు మంజూరు చేయాలని, అజయ్ పురానికి రహదారి సౌకర్యం కల్పించాలని గిరిజనులు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంజరి రాజు, ఐదవ షెడ్యూల్ సాధన కమిటీ కార్యదర్శి మల్లి కళ్యాణం తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు సాగర్ సిమెంట్ వితరణ

విశాలాంధ్ర - కశింకోట: అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం విజయవాడ పరిసర ప్రాంతాలలో కురిసిన భారీవర్షాలకు, వరదలలో చిక్కుకున్న ప్రజల యొక్క సహాయార్థ నిమిత్తం రెండు లక్షల రూపాయలను సాగర్ సిమెంట్ మేనేజ్మెంట్ బయ్యవరం నుండి ఆ కంపెనీ సీనియర్ జనరల్ మేనేజర్ కె.శ్రీనివాస్ రావు అనకాపల్లి జిల్లా యంత్రాంగానికి అందజేశారు. దీనిలో లక్ష రూపాయలను అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అకౌంటుకు లక్ష రూపాయల విలువ గల పాల ప్యాకెట్లను కశింకోట తహశీల్దారు ద్వారా బాధితులకు సహాయార్థం కొరకు అందజేశారు.

ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సత్యనారాయణ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా (ఎఫ్ఎసి) ఈవోపీఆర్డీ సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న ఎంపీడీఓ రామచంద్రమూర్తి ఆగస్టు నెలాఖరులో పదవి విరమణ చేశారు. ఆయన స్థానంలో ప్రస్తుతం ఈవోపీఆర్డీగా పనిచేస్తున్న సత్యనారాయణకు పూర్తి స్థాయిలో అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

దీంతో ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించి సిబ్బందితో పలు విషయాలు చర్చించారు. ఈయనను మండల టీడీపీ అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, టీడీపీ సీనియర్ నాయకులు అల్లు నరసింహమూర్తి, మరిసా త్రిమూర్తులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో రమణ రాజు తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ ఎంపీడీవోకి ఘన సత్కారం

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేస్తూ పదవీ విరమణ చేసిన ఎం.రామచంద్రమూర్తిని ఘనంగా సత్కరించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన సన్మానిస్తూ ఉద్యోగ సేవలను పలువురు మాట్లాడుతూ కొనియాడారు. ఉద్యోగ సమయంలో మంచి గుర్తింపు లభించడం ఎంతో ఆనందంగా ఉందని ఎంపీడీవో రామచంద్ర మూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీవో సత్యనారాయణ, తూర్పుగోదావరి జిల్లా కొత్తపల్లి ఎంపీడీవో వెంకటనారాయణ, మండల పరిషత్ ఏవో రమణ రాజు, టీడీపీ మండల అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, వైసీపీ సీనియర్ నాయకుడు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, సర్పంచులు ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆదుకోవాలి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామనాయుడు

విశాలాంధ్ర - గొలుగొండ: పెరుగుతున్న నిత్యావసర ధరలను అరికట్టాలని దేశవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐ అనకాపల్లి జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రాము నాయుడు పేర్కొన్నారు. దీనిలో భాగంగా గొలుగొండ మండ కేంద్రంలో సీపీఐ ఈనెల ఒకటి నుండి 6వ తేదీ వరకు ఆందోళనలకు ఇచ్చిన పిలుపుమేరకు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాకిరెడ్డి రామునాయుడు మాట్లాడుతూ దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా పెరిగిన నిత్యావసర ధరలు, ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు నష్టపోయిన రైతాంగం నష్టపరిహారం వరదల్లో నష్టపోయిన పేద ప్రజలను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రజలను ఆదుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ఇటువంటి తుఫాను ప్రభావంతో అనేక విధాలుగా నష్టం వాటిల్లిందని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హోదా, విభజన హామీ చట్టాలు ఇవ్వాలని అన్నారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని, 14 రకాల నిత్యావసర వస్తువులు అందజేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెరిగిన డీజిల్, పెట్రోల్ ధరలు తగ్గించాలని గ్రామంలో ప్రజలను పట్టిపీడిస్తున్న కోతులను అరికట్టి పంటలను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గురుబాబు, ఏఐటీయూసీ నాయకులు ఎల్వి రమణ, సీపీఐ మండల కార్యదర్శి మేక భాస్కర్‌రావు, సహాయ కార్యదర్శి రాధాకృష్ణ, కిల్లాడ పిల్లాడు, నాయకులు కూడా దొరబాబు, తరంగల చిన్న, ఏఐవైఎఫ్ నాయకులు రాంబాబు, కార్యవర్గ సభ్యులు లగుడు బాబు, మాగిరెడ్డి రాజబాబు, అప్పారావు, బొత్స అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉమెన్ సేఫ్టీ సెల్ ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: మహిళలపై జరిగే హింసలను అరికట్టేందుకు, మహిళల భద్రతకు భరోసా కల్పించేందుకు ఉమెన్ సేఫ్టీ సెల్ అనకాపల్లి మహిళా పి.ఎస్ అనుబంధంగా పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం ఉమెన్ సేఫ్టీ సెల్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో మంత్రి, కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్ మహిళలుగా ఉండడం ప్రత్యేకత సంతరించుకుందన్నారు. మహిళా సాధి కారత సాధించేందుకు ఇటువంటి మంచి కార్యక్రమంలో భాగస్వామి అయినందుకు సెయింట్ గోబిన్ సంస్థను అభినందించారు. మహిళపై జరిగే గృహహింస, చైల్డ్ మ్యారేజ్ తదితర నేరాలను అరికట్టేందుకు ప్రజల్లో మార్పు తెచ్చేందుకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని జి.ఎం.ఎస్.కెలకు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలపై జరిగే నేరాలకు సంబంధించి ప్రచార పోస్టర్లను జిల్లా ఎస్పీ, సెయింట్ గోబిన్ సంస్థ ప్రతినిధులు గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శిలకు అందజేశారు. జిల్లా ఎస్పీ ఎం.దీపిక మాట్లాడుతూ స్కూల్స్, కాలేజ్‌లలో మహిళలు పనిచేసే ప్రదేశాల్లో మహిళా చట్టాలైన పోక్సో యాక్ట్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గృహహింస సైబర్ క్రైమ్స్ తదితర చట్టాలపై ప్రచార వాహనం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళలకు కౌన్సిలింగ్ నిర్వహించడం, బాధిత మహిళలకు ధైర్యాన్నిచ్చి మార్గదర్శకత్వం అందించడం జరుగుతుందన్నారు. మహిళల భద్రత సమస్యలపై ఇతర శాఖల సమన్వయంతో పనిచేయడం జరుగుతుందన్నారు. అలాగే జిల్లాలో సున్నితమైన ప్రాంతాల్లో మహిళలు, బాలికలు వేధింపులకు, హింసకు గురి అయ్యే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అత్యవసర సమయాల్లో మహిళలకు, విద్యార్థినిలకు హింస మరియు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌లకు గురయ్యే వారికి మహిళా పోలీసులు బాసటగా నిలిచి తక్షణ సహాయం అందించడం జరుగుతుందన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, తరచూ ఇటువంటి ఘటనలు జరిగే ప్రదేశాలు, వ్యక్తులను గుర్తించి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవప్రసాద్, ఇన్‌స్పెక్టర్లు చంద్ర శేఖర్, కె.లక్ష్మణమూర్తి, ఎస్.లక్ష్మణమూర్తి, వినోద్ బాబు, ఎస్సైలు రఘువర్మ, యమున పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా అనకాపల్లి ప్రెస్‌క్లబ్ ఎన్నిక

అధ్యక్షులుగా శశి కుమార్ కార్యదర్శిగా నాగ శ్రీను

విశాలాంధ్ర - కసింకోట: అనకాపల్లి నియోజకవర్గ (ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్) పాలకవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఈశ్వరరావు అధ్యక్షతన జిల్లా కేంద్రంలో గల సీపీఐ కార్యాలయంలో మంగళవారం జరిగిన పాలకవర్గ ఎన్నికల్లో అధ్యక్షులుగా శశి కుమార్ (ఆంధ్రజ్యోతి), పి.నాగ శ్రీను (హెచ్‌ఎంటీవీ)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే కోశాధికారిగా మొల్లేటి గంగాధర్, ఉపాధ్యక్షులుగా కాండ్రేగుల సతీష్, జాయింట్ సెక్రటరీగా పెంటకోట సురేష్‌లను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు కమిటీలో సభ్యులుగా పి.భోగ లింగం (బుజ్జి), బుద్దెడ అప్పారావు, సురేష్ కుమార్, రాజు, ఫణీంద్ర హనుమంతరావు, రేఖ శ్రీనివాసరావు, సంజీవులను నియమించారు. గౌరవ అధ్యక్షులుగా తిమ్మాపాత్రుని రమేష్‌ను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ రెండేళ్లపాటు ఈ పదవిలో కొనసాగుతుంది. ఇది ఇలా ఉండగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా యూనియన్ల ముఖ్య నాయకుల సలహాలు సూచనలతో పాలకవర్గాలు మరింతగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఫెడరేషన్ పూర్తి స్థాయిలో బలంగా ఉందని మరింతగా బలోపేతం చేయవలసిన అవసరం ఉందన్నారు. సమావేశంలో మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బయ్యా కొండలరావు, పొలమరశెట్టి రామకృష్ణ, అక్రిడేషన్ కమిటీ సభ్యులు, సీనియర్ పాత్రికేయులు షేక్ చాంద్ భాష, కాండ్రేగుల మోహన్ బాబు, పూసర్ల పైలా రామారావు, పిల్లా చంద్రశేఖర్, గంటా శ్రీనివాసరావు, షణ్ముఖ, బొడ్డేడ శ్రీనివాసరావు, కోరిబిల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మరమగ్గాల పరిశ్రమ యూనిట్‌కు శంకుస్థాపన

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని ఎల్‌యన్ పురం గ్రామంలో జయశ్రీ మర మగ్గాల కుటిర పరిశ్రమ ఎండి సేవా శ్రీనివాస ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పరిశ్రమ యూనిట్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇలాంటి పరిశ్రమలు రావడం వలన పలువురికి ఉపాధి కలుగుతుందన్నారు. నీరు, రోడ్లు సదుపాయం కల్పిస్తామని హామీ ఇచ్చారు. శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక యూనిట్‌కి 20 లక్షలు చొప్పున 5 యూనిట్లకి కోటి రూపాయలు విశాఖ గ్రామీణ బ్యాంకు రుణం మంజూరు చేసిందన్నారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారంటీ కార్యక్రమం ద్వారా 35 శాతం సబ్సిడీ మెంబర్లకు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు, మండల అధ్యక్షుడు పోతల చిన్నంనాయుడు, మాజీ ఎంపీపీలు పోతల రమణమ్మ, కుచ్చు కళావతి, పంచాడ దాలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

బాలసదనం విద్యార్థినిలకు మిఠాయిలు పంపిణీ

విశాలాంధ్ర - నర్సీపట్నం: స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు 68వ పుట్టినరోజు సందర్భంగా నర్సీపట్నం బీసీ కాలనీలో గల బాలసదనం విద్యార్థినులకు చింతకాయల దివ్య రాజేష్, కుటుంబ సభ్యులు నూతన రెడీమేడ్ బట్టలు, స్వీట్స్ అందజేశారు. ఈ సందర్భంగా దివ్య రాజేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా ఇంట్లో ఏ కార్యక్రమం జరిగినా బాలసదనం విద్యార్థినిలతో పంచుకోవడం ఆన వాయితీగా వస్తుందని అన్నారు. ప్రతీ సంవత్సరం అయ్యన్న పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగేదని, ఈసారి విజయవాడ తుఫాను విపత్తుతో వేడుకలకు దూరంగా ఉన్నట్లు తెలిపారు. అయ్యన్నపాత్రుడు తన ఒక నెల జీతం తుఫాన్ బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధికి ఇవ్వడం జరిగింది అని ఆమె పేర్కొన్నారు. ఎటువంటి కేకులు కట్ చేయడం గాని, అభిమానులు వేడుకలు నిర్వహించడం గాని ఎక్కడా చేయలేదని, స్వచ్ఛంద కార్యక్రమాలు మాత్రమే చేశారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో దాబాల శ్రీను, ఫోటోలు శ్రీను, రుత్తల రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతినే పూజిద్దాం

విశాలాంధ్ర - కే.కోటపాడు: మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుదామంటూ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కే.సత్య నారాయణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు ముందుండాలని అన్నారు. రానున్న వినాయక చవితి ఉత్సవాలలో ప్రతి గ్రామంలో మట్టి వినాయక విగ్రహాల ఏర్పాటుకు అందరూ కృషి చేయాలన్నారు. ఇటీవల కాలంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు ఏర్పాటు చేయడం అధికం అయ్యాయని దీని వలన అనేక దుష్పరిణామాలు ఏర్పడతాయని అన్నారు. మండలంలో ఉన్న పాఠశాల విద్యార్థుల ద్వారా ఆయా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని నినాదాలు చేస్తూ కే.కోటపాడు జంక్షన్‌లో విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 డివిడి ప్రసాద్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎస్వీ పద్మావతి, బోకం ఎర్రి నాయుడు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - కే.కోటపాడు: మండలం కే.కోటపాడు గొల్లలపాలెం గ్రామాలలో శ్రీ కృష్ణాష్టమి నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గత తొమ్మిది రోజులుగా శ్రీకృష్ణుని ఆలయాల వద్ద అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ముగింపు రోజు ఉదయం నుండే విశేష పూజలు నిర్వహించి గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం తీన్మార్ డప్పులు మహిళల చిరుతలతో బల్ల వేషాలతో భారీ ఊరేగింపు నిర్వహించారు.

వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల సదస్సు

విశాలాంధ్ర - నర్సీపట్నం: ఎస్సీ కుల వర్గీకరణకు వ్యతిరేకంగా అనకాపల్లిలో ఆదివారం ఏర్పాటు చేస్తున్న "మాలల "సదస్సుకై బుధవారం పెదబొడ్డేపల్లిలో కర పత్రం ఆవిష్కరించారు. జిల్లా విజిలెన్స్ ఎండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎం.అప్పలరాజు, మాజీ జెడ్పీటీసీ చిట్ల చలపతి, 5వ షెడ్యూల్ సాధన సమితి సభ్యులు బొడ్డు కళ్యాణం తదితరులు అనకాపల్లి నుండి వచ్చిన నాయకులకు స్వాగతం పలికారు.

నాతవరం, నర్సీపట్నం, రోలుగుంట తదితర మండలాల్లో పర్యటించారు. అశేషంగా జనాలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని కోరారు. సదస్సు నిర్వహణ కమిటీ కన్వీనర్ మట్రా చంద్రశేఖర్‌తోపాటు గోడి వెంకటేశ్వరరావు, పందిరి దయాల్ రాజు, చెక్కా రాంబాబు, దొమ్మి సత్యారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వరద బాధితులకు సహాయం

విశాలాంధ్ర - పాయకరావుపేట: విజయవాడ వరద బాధితుల సహాయార్థం శ్రీ సత్య సాయి భజన మండలి ఆధ్వర్యంలో తక్షణ సహాయంగా 4000 వాటర్

బాటిల్స్, 5000 బిస్కెట్ పాకెట్స్, 1600 బ్రెడ్స్ విజయవాడ బాధితులకు పంపించారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి భజన మండలి కన్వీనర్ పి.రమేష్ బాబు, ఎల్.ఎస్.వై.వి.శర్మ, రమణ రాజు, జగన్నాథ రాజు, సుబ్బారావు, లక్ష్మీపతి రాజు, మామిడి వేంకటేశ్వర రావు, కృష్ణంరాజు, సుధ, దివ్య, సాయి కుమారి, కమల, రాధ, సరోజ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ వరద బాధితులకు ఐటీడీపీ టీం సహాయ కార్యక్రమాలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: విజయవాడ వరద బాధితులకు తమ వంతుగా పాయకరావుపేట ఐటీడీపీ టీం సహాయ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఐటీడీపీ అధ్యక్షులు భీమరశెట్టి శ్రీనివాస్, పాయకరావుపేట నియోజకవర్గ అధ్యక్షులు మల్లిపెద్ది సతీష్, నక్కపల్లి మండల అధ్యక్షులు గంట్యాడ రమేష్, పాయకరావుపేట మండల అధ్యక్షులు దువ్వ శ్రీనివాస్ యాదవ్, అనకాపల్లి పార్లమెంటు కమిటీ సభ్యుడు బలం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పద్య పఠనం పోటీల్లో ప్రసన్న రత్న కుమారి ప్రతిభ

విశాలాంధ్ర - పాయకరావుపేట: తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకొని ఆన్‌లైన్‌లో నిర్వహించిన పద్య పఠనం పోటీల్లో మండలంలోని గుంటపల్లి, జిల్లా

పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఈగల ప్రసన్న రత్నకుమారి అత్యంత ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ మేరకు ప్రాంతీయ సంచాలకులు విజయ్ భాస్కర్, విశాఖపట్నం డిఇఓ చంద్రకళ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రసన్న రత్న కుమారిని పాఠశాల హెచ్ఎం జి. రామారావు, ఉపాధ్యాయులు రవి, వెంకన్న, నాగూర్, సుధాకర్, శ్రీనివాసరావు, విద్య కమిటీ చైర్మన్ నాగం సీతారామయ్య తదితరులు అభినందించారు.

పాయకరావుపేట సీఐగా అప్పన్న

విశాలాంధ్ర - పాయకరావుపేట: పాయకరావుపేట పోలీస్ స్టేషన్ సీఐగా జి.ఎన్.అప్పన్న నియమితులయ్యారు. ఈ మేరకు అప్పన్న బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడ సీఐగా పనిచేసిన పి.అప్పలరాజును చోడవరం బదిలీ చేశారు. ఆయన స్థానంలో అప్పన్న బాధ్యతలు స్వీకరించారు. గతంలో పాయకరావుపేట పోలీస్ స్టేషన్లో అప్పన్న ఎస్సైగా పనిచేశారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు కర్రి ధర్మారావు ఎంపిక

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలో గుర్రాజుపేట గ్రామ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కర్రి ధర్మారావు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ ఎంపిక పట్ల పాఠశాల యాజమాన్యం కమిటీ, ఉపాధ్యాయులు తదితరులు అభినందనలు తెలిపారు. అదేవిధంగా మండలంలోని పలు పాఠశాలలో ఉపాధ్యాయులు కూడా ఈ అవార్డుకు ఎంపికయ్యారు.

గొలుగొండ ఎస్సై కు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ, జడ్పిటిసి

విశాలాంధ్ర-గొలుగొండ : గొలుగొండ పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సబ్ ఇన్స్పెక్టర్ మర్యాద పూర్వకంగా మండల అధ్యక్షురాలు గజ్జలపు మణికుమా రి జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు కలసి శుభాకాంక్షలు తెలియ జేశారు. మండల పరిధిలో శాంతి భద్రతలను పూర్తిస్థాయిలో పరిరక్షించాలని ఈ సందర్భంగా ఎస్సైను కోరారు ఈ కార్యక్రమం లో మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ యూత్ కమిటీ అధ్యక్షులు రామకృష్ణ నాయుడు ఎంపీటీసీలు సర్పంచులు వైసీపి కార్యకర్తలు పాల్గొన్నారు

అయ్యన్న పుట్టినరోజు సందర్భంగా పళ్ళు రొట్టెలు పంపిణీ

విశాలాంధ్ర-మాకవరపాలెం : ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు పుట్టినరోజు సందర్భంగా బుధవారం మాకవరపాలెం మండలం తామరం ప్రభాకర్ రాజు ఇంటి వద్ద మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆర్ వై పాత్రుడు, శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రాము నాయుడు ఆధ్వర్యంలో పుట్టినరోజు సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి తెలుగుదేశం నాయకులకి కార్యకర్తలకి పంచిపెట్టారు.అనంతరం స్థానిక, ప్రభుత్వ హాస్పటల్ లో పేషెంట్లకు పళ్ళు రొట్టెలు పంచి పెట్టినారు. ఈ కార్యక్రమంలో భీమ బోయినపాలెం సర్పంచ్ నందకిషోర్ మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి చిరంజీవి మాకవరపాలెం ఉపసర్పంచ్ లాలం రాము పైడిపాల టిడిపి నాయకులు సిద్ధాబత్తుల శ్రీను జీ కోడూరు టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ జయ బాబు, చిరంజీవి రాజు, లచ్చన్న పాలెం సర్పంచ్ పోతల రాంబాబు, నారాయణరాజుపేట మాజీ సర్పంచ్ వెంకటగిరి నగరం టిడిపి నాయకులు ఎర్రంశెట్టి రమణ, నర్సీపట్నం నియోజకవర్గం మీడియా ఇంచార్జి కోసూరు శ్రీను, టిడిపి సీనియర్ నాయకులు జోగిపాత్రుడు నగరం టిడిపి నాయకులు రమణ, నానాజీ ,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏ.ఎల్.పురంలో ఘనంగా అయ్యన్న పుట్టినరోజు వేడుకలు

మెగా క్యాన్సర్, రక్తదాన శిబిరాలు

విశాలాంధ్ర-గొలుగొండ: మండలంలో మేజర్ పంచాయతీ ఏ.ఎల్.పురం గ్రామంలో, ఆంధ్రప్రదేశ్ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు జన్మది నాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మెగా క్యాన్సర్, రక్తదాన శిబిరాన్ని మాజీ జడ్పిటిసి చిటికెల తారక వేణు గోపాల్ నిర్వహించారు రక్తదాన శిబిరంలో 120 మందికి రక్తదానం చేయగా 120 మంది క్యాన్సర్ రోగులకు పరీక్షలు నిర్వహించారు. అనంతరం నిరుపేదలకు 150 దుప్పట్లనుపంపిణీ చేశారు.పాలు,పండ్లు రోగులకు అందజేశారు.ఈ రక్తదాన కార్యక్రమానికి సహకరించిన వారందరికీ మాజీజడ్పిటిసి వేణుగోపాల్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు అడిగర్ల నానిబాబులు, ఎంపీటీసీ ఆర్.శివరామకృష్ణ, లగుడు రమేష్, చిటికెల చిట్టిబాబు,గ్రామ అధ్యక్షుడు బొడ్డు జమీలు, స్కూల్ చైర్మన్ లగుడు రాజునాయుడు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్పీకర్ జన్మదిన సందర్భంగా ఉచిత హోమియోపతి మందుల పంపిణీ

విశాలాంధ్ర-నర్సీపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు మనవడు శివన్ పాత్రుడు పుట్టిన రోజు సందర్భంగా ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు (బుజ్జి మీసేవ), డా.రావు హెూమియోపతి అధ్వర్యంలో నేడు విపరీతంగా పెరిగిపోతున్న ఫ్లూ మరియు వైరల్ జ్వరాలకు ఉచిత హెూమియోపతి చుక్కల మందు పంపిణీ బుధవారం నర్సీపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ వార్డ్ సభ్యుడు ముమ్మరెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గం అన్ని రకములగా అభివృద్ధి చేసిన నాయకుడు చింతకాయల అయ్యన్నపాత్రుడు అని అటువంటి నాయకుడికి పుట్టిన రోజు ఈ రోజు అని అన్నారు. ఈ రోజు నేడు సమాజం లో ఎక్కువగా విస్తరిస్తున్న ఫ్లూ మరియు వైరల్ జ్వరాలకు ఉచితంగా హెూమియోపతి చుక్కల మందు పంపిణీ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో డా. రామారావు సిబ్బంది పాల్గొని పిల్లలకు పెద్దలకు 350 మందికి చుక్కల మందు పంపిణీ చేశారు.

సత్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు వెయిట్ లిఫ్టింగ్, తైక్వాండో లో పతకాలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సత్య డిగ్రీ, పీజీ కళాశాల లో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి షేక్ నూరున్నిష ఆగస్టు 31న జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, చిత్తూర్ జిల్లాలో జరిగిన ఖేలో ఇండియా రాష్ట్ర ఉమెన్ చాంపియన్షిప్ లో , సీనియర్ రాష్ట్ర తైక్వాండో చాంపియన్షిప్ లోను 57 కేజీల విభాగంలో లో స్వర్ణ పతకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యింది. ఈ పోటీలు ఖేలో ఇండియా తమిళనాడు లో ఈనెల 11 నుండి 14 వరకు సీనియర్ తైక్వాండో చాంపియన్షిప్, అక్టోబర్ 17 నుండి 20 వరకు జరిగే పోటీల్లో పాల్గొంటారు. అలాగేడిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఎస్. పల్లవి సెప్టెంబర్ నెలలో అనకాపల్లి లో జరిగిన 11 వ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్షిప్ పోటీలలో 71కేజీల విభాగంలో స్వర్ణ పతకం లభించింది. ఇదే పోటీలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఏ. యశస్వి 64కేజీల విభాగంలో రెండు రజిత పతకాలు, కుమారి. బి. నీరజ 45 కేజీల విభాగంలో ఒక స్వర్ణ పతకం సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినం దిస్తూ కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు జాతీయ అంతర్జాతీయ స్థాయి లో రాణించే విధంగా విద్యార్థులు కృషి చెయ్యాలి అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి, ఎన్ సి సి ఆఫీసర్ కెప్టెన్ ఎం సత్య వేణి, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ శ్రీ బి శూరపు నాయుడు వెయిట్ లిఫ్టింగ్ కోచ్ శ్రీ చల్లా రాము పాల్గొన్నారు.

చీపురుపల్లి లో జడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు



విశాలాంధ్ర-చీపురుపల్లి : విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను చీపురుపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని ఆ పార్టీ నాయకులు ఈ పిల్ల అనంతం వల్లి రెడ్డి శ్రీనివాస్ నాయుడు మీసాల వరహాలు నాయుడులు తెలిపారు. వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర రీజనల్ కో- ఆర్డినేటర్, విజయనగరం జిల్లా పరిషత్ చైర్పర్సన్ మరియు జిల్లా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను) జన్మదినోత్సవ సందర్భంగా ఉదయం 10-00 గంటలకు లావేరు రోడ్ల గల చీపురుపల్లి వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం అవర్ణలో బర్త్డే కేక్ ని కట్ చేస్తామని తెలిపారు. బాపూజీ వృద్ధాశ్రమంలో, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వృద్దులకు, రోగులకు రోట్లు పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నామని వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి మండల వైస్సార్ ముఖ్య నాయకులు పాల్గొంటున్నారు కావున చీపురుపల్లి మండలం, లో ఉన్న వైస్సార్సీపీ ప్రజా ప్రతినిధులు ముఖ్యనాయకులు,మహిళా నాయకులు కార్యకర్తలు, అభిమానులు, తప్పక ఉదయం 10-00 గంటలకు హాజరై..ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమంను జయప్రదం చేయాలని వారు కోరారు.

వంగర మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గా రామలక్ష్మి ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర-వంగర: వంగర మండల మహిళా సమాఖ్య అధ్యక్షరాలుగా వంగర గ్రామానికి చెందిన మహిళా గ్రూపుసభ్యురాలు బెవర రామలక్ష్మి నుఏక గ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ మేరకు ఏపి ఎం మీసాల చక్రపాణివెల్లడించారు. అంతేకాక మహిళా సమాఖ్యలోనూతన పాలక వర్గ సభ్యులను ఎన్నుకొన్నారు. అదేవిధంగా ఉపాధ్యక్షురాలు గా కింజంగి గ్రామానికి చెందిన గోర్జ అనసూర్య ను, కోశాధికారి గా అరసాడ గ్రామనకు సంబంధించిన దొంతల చంద్రకళ,కార్యదర్శి గా మగ్గూరు గ్రామంనకు చెందిన గంట సుమతి, ఉప కార్యదర్శి ఎం.సీతారాంపురం గ్రామ వాసి రాజాన పద్మలను ఎన్నుకొన్నారు. ఎన్నికైన వీరికి బుధవారం నాడే మండల మహిళా సమాఖ్య పదవీ బాధ్యతలు అప్పగించడం, ఆమెతో ప్రమాణ స్వీకారం చేయించినట్లు చక్రపాణి తెలిపారు.

కాఫీ శుద్ధి ఫ్యాక్టరీ పనులు ప్రారంభించాలి

ఆదివాసి సమాఖ్య అధ్యక్షులు రాంగోపాల్ డిమాండ్

విశాలాంధ్ర-నర్సీపట్నం: సమీకృత కాఫీ శుద్ధి కర్మాగారం పనులను వెంటనే ప్రారంభించి కర్మాగారం నిర్మాణం పూర్తి చేయాలని భారతీయ ఆదివాసుల సమాఖ్య అధ్యక్షుడు గడుతూరి రాంగోపాల్ కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గిరిజన రైతులు పండిస్తున్న కాఫీని గత కొన్ని సంవత్సరాల నుండి గిరిజన సహకార సంస్థ కొనుగోలు చేస్తూ అరకు కాఫీ పేరిట దానిని దేశీయంగా, అంతర్జాతీయంగా అమ్మకాలు చేస్తూ లాభాలు పొందుతోంది. అయితే గిరిజన సహకార సంస్థ కు కాఫీ శుద్ధి కర్మాగారం లేకపోవడంతో ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థకు నర్సీపట్నంలో గల కాఫీశుద్ధి కర్మాగారంపై ఆధారపడేవాళ్లు. గిరిజన రైతులు నుండి కొనుగోలు చేసిన కాఫీని శుద్ధి చేయించేవారు. ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ మొదట తమ తోటలలోని కాఫీని శుద్ధి చేసుకుని తర్వాత జిసిసి కాఫీని శుద్ధి చేసేది. దీని వలన అంతర్జాతీయ విఫణిలో కాఫీకి మంచి ధరలు ఉన్నప్పుడు సకాలంలో తాము గిరిజన రైతుల నుండి కొనుగోలు చేసిన కాఫీని శుద్ధి చేసి అమ్మకాలు జరుపలేక జిసిసి నష్టపోయేది. ఈ సమస్యను గమనించి తాను గిరిజన సహకార సంస్థ దృష్టికి తీసుకుని వెళ్ళినట్లు తెలిపారు. దానికి స్పందించిన జి.సి.సి.వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ నర్సీపట్నంలో సమీకృత కాఫీ శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు చేయగా గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. తర్వాత అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం డౌనూరు లో ఏర్పాటు చేయడానికి మరలా అనుమతి తీసుకున్నారు. కాఫీ శుద్ధి కర్మాగారం ఏర్పాటు విషయంలో పురోగతి ఏమిటో తెలుసుకోవాలనే ఆలోచనతో సమాచార హక్కు చట్టం ధరఖాస్తు ద్వారా జిసిసి నుండి సమాచారం తీసుకున్నాను. దానిలో గిరిజన సహకార సంస్థకు సమీకృత కాఫీ శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేయడానికి అనుమతి ఇస్తూ సమీకృత కాఫీ శుద్ధి కర్మాగారం ఏర్పాటు కొరకు రెండున్నర కోట్లు రూపాయలు, కాఫీ రోస్టింగ్ మరియు గ్రైండింగ్ యూనిట్ ఏర్పాటు చేయడానికి కోటి రూపాయలు మంజూరు చేస్తూ 2021 మార్చిలో జిసిసి పిడి అక్కౌంట్ కు నగదు జమ చేసారని తెలిసింది. తర్వాత కొద్ది నెలలకే ఆ నగదు మరలా గిరిజన సంక్షేమ శాఖ వెనుకకు తీసుకుంది. తెలియని కారణాల రీత్యా ఈ కర్మాగారం ఏర్పాటు తమ సొంత స్థలంలో చేసే ఆలోచనతో గత సంవత్సరం అక్టోబర్ నెలలో అప్పటి ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా డౌనూరు గ్రామంలో శంకుస్థాపన చేసారు. మరలా అప్పటి ప్రభుత్వం మూడు కోట్ల రూపాయల నగదు 2023 జూలై లో జిసిసి పిడి అక్కౌంట్ కు నగదు జమ చేసారు. ఆరు నెలలు కాలంలో ఈ కర్మాగారం పనులు పూర్తి చేస్తామని అప్పటి ఉప ముఖ్యమంత్రి , గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఆర్భాటంగా ప్రకటించారు. సంవత్సరం కాలం గడిచింది. ప్రభుత్వం మారింది. కాఫీ శుద్ధి కర్మాగారం పనులు ఫిల్లర్ల స్థాయిలోనే నిలిచిపోయాయి. ఇవన్నీ చూస్తుంటే గిరిజన కాఫీ రైతులకు మంచి ధరలు ఇచ్చి వారు పండించే కాఫీ పంటను కొనుగోలు చేస్తామని గిరిజన సహకార సంస్థ పత్రికలలో ఇచ్చే ప్రకటనలు అమలు జరుగక కేవలం పత్రికా ప్రకటనలుగానే మిగిపోనున్నాయనే భావన కలుగుతోంది. గత ప్రభుత్వం గిరిజన సంక్షేమ కార్యక్రమాలు అనేకం చేసామని ఊకదంపుడు మాటలు చెప్పి గిరిజన సహకార సంస్థకు సమీకృత కాఫీ శుద్ధి కర్మాగారం ఏర్పాటుకు అనుమతులు ఇచ్చి నిధులు మంజూరు చేసి మరలా వెంటనే ఆ నిధులు వెనుకకు తీసుకోవడం గమనిస్తుంటే గత ప్రభుత్వం గిరిజన సంక్షేమం కోసం చెప్పిన మాటలన్నీ నీటిమీద రాతలుగానే కనబడుతున్నాయి. ఈ ప్రభుత్వం అయినా గిరిజన సహకార సంస్థ ద్వారా సమీకృత కాఫీ శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేయడానికి నిధులు మంజూరు చేసి కర్మాగారం నిర్మాణం పనులు వెంటనే పూర్తి చేయాలని రామగోపాల్ డిమాండ్ చేశారు.

గృహ నిర్మాణ లక్ష్యాలను పూర్తిచేయాలి

జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: జిల్లాలో నిర్దేశించిన గృహ నిర్మాణ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో గృహ నిర్మాణ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో 6,276 (రూఫ్ లెవెల్ , రూఫ్ కంప్లీటెడ్) గృహ నిర్మాణాలను వంద రోజుల్లో పూర్తి చేయవలసిందిగా లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని తెలిపారు. ఈనెల 20వ తేదీ నాటికి శత శాతం పూర్తి చేయవలసిందిగా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. లక్ష్యసాధనలో అలసత్వం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 90 రోజుల పని దినాలు కల్పించడంపై కూడా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చీడికాడ, అనకాపల్లి రూరల్, కోటవురట్ల, గొలుగొండ, అచ్యుతాపురం, మండలాల ఏఈ లు లక్ష్య సాధనలో మరింత మెరుగైన పనితీరును కనపరచా లని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశం లో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై.శ్రీనివా సరావు, డి ఆర్ డి ఏ ప్రాజెక్టు డైరెక్టర్ శచిదేవి, జి ఎస్ డబ్ల్యూ ఎస్ ప్రత్యేక అధికారి మంజుల వాణి, గృహ నిర్మాణ శాఖ డిఈ లు, ఇఇ లు, ఏఈ లు, వర్క్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభం కొరకు సోమిద చెట్టు కు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్ కోట మండలం, పుణ్యగిరి సమీపంలో ఏర్పాటు చేయబడుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానానికి కేరళ రాష్ట్రంలోని కన్యాకుమారి నుండి 45 అడుగుల గల సోమీద చెట్టును ధ్వజస్తంభం ఏర్పాటు కొరకై తీసుకురావడం జరిగింది ఈ చెట్టును ఎస్.కోట స్థానిక సాయి బాబా వారి మందిరం నుండి పుణ్యగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వరకు ఊరేగింపుగా మంగళ వాయిద్యాలు నడుమ మరియు కోలాట భజనలతో తీసుకువెళ్లారు ఈ కార్యక్రమంలో ఇందుకూరి రఘురాజు మరియు వారి సతీమణి ఇందుకూరి సుబ్బలక్ష్మి దేవస్థాన కమిటీ వారు శ్రీ వెంకటేశ్వర స్వామి భక్త మహాశయులు తదితరులు పాల్గొన్నారు

విజయవాడ వరద బాధితులకు విశాఖ నుంచి సహాయం..

జిల్లా నుంచి 71,500 అల్పాహార ప్యాకెట్లు, 68వేల భోజనం ప్యాకెట్లు...
లక్ష పాల ప్యాకెట్లు, 80 వేల వాటర్ బాటిళ్లతో పాటు 48,500 రాత్రి భోజనం పార్శిళ్లు..
ట్రక్కుల ద్వారా తరలింపు ప్రక్రియను పర్యవేక్షించిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్...

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : విజయవాడ వరద బాధితులకు విశాఖపట్టణం జిల్లా యంత్రాంగం బాసటగా నిలిచింది. ఇప్పటికే జీవీఎంసీ కమిషనర్ సారధ్యంలో వెయ్యి మంది పారిశుధ్య కార్మికులు, మరో 200 మంది అధికారులు విజయవాడ వరద పునరావాస చర్యలకు 40 బస్సుల్లో వెళ్ళగా, వివిధ స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అల్పాహారం, భోజనం, రాత్రి భోజనం, పులిహెూర, పాలు, తాగునీరు, బిస్కెట్లు, రొట్టెలు, కొవ్వొత్తులు సమకూర్చి ప్రత్యేక వాహనాల ద్వారా విజయవాడ తరలించింది. పూర్తి ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పర్యవేక్షించారు. బాధితులకు అండగా నిలవాలని వివిధ సంస్థలకు, ప్రభుత్వ శాఖలకు సూచించగా చాలా మంది సానుకూలంగా స్పందించారు. మూడో తేదీన సింహాచలం దేవస్థానం వారు 10వేల పులిహెూర ప్యాకెట్లను సమకూర్చారు. మధ్యాహ్న భోజనానికి లెమన్ రైస్ 10వేల ప్యాకెట్లను, రాత్రి భోజనం కోసం మరొక 9వేల ప్యాకెట్లను అందజేశారు. కనకమహాలక్ష్మి దేవస్థానం నుంచి మధ్యాహ్న భోజనం 8వేల ప్యాకెట్లను పంపించారు. అలాగే గీతం యూనివర్సిటీ నిర్వాహకులు రాత్రి భోజనం కోసం 10వేల పులిహెూర ప్యాకెట్లను సిద్ధం చేసి పంపించారు. సాయిరాం పార్లర్ నిర్వాహకులు అల్పాహారం నిమిత్తం 5వేల పొంగల్ ప్యాకెట్లను సమకూర్చగా.. ఎస్.కె.ఎం.ఎల్. సఫైన్ వారు 21,500 టమోటా బాత్ ప్యాకెట్లను అందజేశారు. అక్షయ పాత్ర నిర్వాహకులు మధ్యాహ్న భోజనం నిమిత్తం 10వేలు, రాత్రి భోజనం నిమిత్తం మరొక 10వేల పులిహెూర ప్యాకెట్లను సమకూర్చారు. ఎస్.కె.ఎం.ఎల్. మధ్యాహ్న భోజనం కోసం సాంబార్ రైస్ 20 వేల ప్యాకెట్లు, పెరుగన్నం 20వేల ప్యాకెట్లు, రాత్రి భోజనం నిమిత్తం 19,500 కిచిడీ ప్యాకెట్లను అందజేశారు. నాలుగో తేదీ అవసరాలను దృష్టిలో పెట్టుకొని గీతం నిర్వాహకులు 10వేల పోహ ప్యాకెట్లను, అక్షయ పాత్ర వాళ్ళు 10వేల పులిహెూర ప్యాకెట్లను, సాయిరాం పార్లర్ వాళ్ళు 5వేల ఉప్మా ప్యాకెట్లను, ఎస్.కె.ఎం.ఎల్. సఫైన్, కృష్ణారెడ్డి క్యాటరింగ్ నిర్వాహకులు చెరొక 5వేల చొప్పున టమోటా బాత్ ప్యాకెట్లను అందజేశారు. ఇదిలా ఉండగా డీఆర్డీఏ పరిధిలో 5వేల ఆహార పొట్లాలు, 1800 తాగునీటి బాటిళ్ళు, 3వేల టెట్రా పాల ప్యాకెట్లు, 2000 బిస్కెట్ ప్యాకెట్లు రెండు లారీల సాయంతో విజయవాడ తరలించారు. అలాగే వివిధ సంస్థల సాయంతో నాలుగవ తేదీన జిల్లా నుంచి 20వేల తాగునీటి ప్యాకెట్లు, 80వేల వాటర్ బాటిళ్ళు, ఒక 1.3 లక్షల పాల ప్యాకెట్లు, 13వేల రొట్టెల ప్యాకెట్లు, 10వేల బిస్కెట్ ప్యాకెట్లు, 20వేల కొవ్వొత్తుల ప్యాకెట్లు, 20 వేల అగ్గిపెట్టల ప్యాకెట్లను జిల్లా యంత్రాంగం సమకూర్చి వివిధ ట్రక్కుల ద్వారా విజయవాడ తరలించింది. నాలుగో తేదీ సాయంత్రం కూడా కొన్ని సంస్థలు, అధికార యంత్రాంగం సాయంతో సమకూర్చిన పాలప్యాకెట్లను కూడా పంపించింది. ఈ ప్రక్రియనంతటినీ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్ పర్యవేక్షించారు.

ఉపాధి కల్పిస్తూ క్వారీ నిర్వహించాలి..

ప్రజాభిప్రాయ శాఖలో పలువురు వెల్లడి..

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని విలుపర్తి పంచాయతీ శివారు పెద దుంగాడ రెవిన్యూలో రాతి క్వారీలు నిర్వహిస్తున్న క్వారీ యాజమాన్య ప్రజలకు ప్రజలకు ఉపాధి కల్పిస్తూ మౌలిక సౌకర్యాలైన త్రాగునీరు,రోడ్లు తదితర మౌలిక సౌకర్యాలు కల్పించే బాధ్యత తీసుకోవాలని ప్రజాభిప్రాయ శాఖలో పలువురు వెల్లడించారు.బుధవారం విలుపర్తి పంచాయతీ పెద దుంగాడ రెవిన్యూ నెంబర్ 7లో ఏర్పాటు చేయదలచిన క్వారీ నిర్మాణానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నివారణ నియంత్రణ మండలి పర్యవేక్షణలో ఏర్పాటుచేసిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామస్తులు పాల్గొన్నారు. క్వారీ నిర్మాణానికి సంబంధించి గ్రామంలో గల ప్రజలతో ప్రజాభిప్రాయ సేకరణ చేశారు.ఇందుకు సంబంధించి గ్రామంలో ప్రజలతోపాటు పరిసర గ్రామ ప్రజలు క్వారి నిర్మాణానికి ఏకధాటిగా అంగీకారం తెలిపారు.కాగా తమ గ్రామంలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని గ్రామస్తులు ముక్తకంఠంతో తెలిపారు.ఈ మేరకు క్వారీ నిర్మించ తలపెట్టనున్న యజమానులు ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పిస్తామని అధికారుల సమక్షంలో అంగీకారం తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా డిఆర్ఓ అనిత మాట్లాడుతూ రాతి క్వారీ యజమానులు అందరూ కలిసి వారి చేస్తున్న వ్యాపారంలో వచ్చిన లాభాపేక్షతో ప్రజలకు కావలసిన మౌలిక వసతులు కల్పించాలని అలాగే క్వారీ బ్లాస్టింగ్ను తక్కువ మోతాదులో పేల్చి ప్రజలకు గ్రామస్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ ఈ.ఈ. సరిత,మండల తహశీల్దార్ సన్యాసి నాయుడు, గ్రామ సర్పంచ్ భర్త సేనాపతి అప్పారావు,గ్రామ పెద్దలు గోకాడ అప్పం నాయుడు(మద్దాలు),నాగభూషణం,కొటాన అర్జునరావు,కొప్పల అప్పారావు,ఉగ్గిన ఈశ్వరరావు,వార్డు మెంబర్ కాపు వెంకటరమణ,మాజీ ఎంపీటీసీ యేదువాక జోగారావు,మాజీ సర్పంచ్ గోకాడ సత్యం నాయుడు,కొటాన అప్పలనాయుడు,తదితరులు పాల్గొన్నారు. ..